vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు  తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 01  సంచిక : 102  బుధవారం , మే 13, 2026 ,  పేజీలు -08  వెల : 2 /-

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే12 :** జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు కేబినెట్ ఖరారు చేస్తామని

మిగతా2లో...

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

● సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ● ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే ● అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ ● లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి ● కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,మే12 :** ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని

మిగతా2లో...

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

● బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
● తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
● చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్



**హైదరాబాద్,మే12 :** స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమాన వీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్ గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యం లో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని,

మిగతా2లో...

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

● ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
● ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక






**గౌహతి,మే12 :** అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో,

మిగతా2లో...

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి




**న్యూఢిల్లీ,మే12 :** జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన

మిగతా2లో...

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

- డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



**చెన్నై,మే12 :** తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది.

మిగతా2లో...

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



**విశాఖపట్టణం,మే12 :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కోస్తా జిల్లాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రాయలసీమ నుంచి తమిళనాడు, కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందని అధికారులు చెప్పారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు ఉదయం 8:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ

మిగతా2లో...

## సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

వివరాలు 2లో



## కృష్ణా జలాల వినియోగంపై చర్చ

- ఎపికి 10 , తెలంగాణకు 16 టిఎంసిల కేటాయింపు

**హైదరాబాద్,మే12 :** ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించు కోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో

మిగతా2లో...

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

- పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



**గజ్వేల్,మే12 :** బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ

మిగతా2లో...

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

(మొదటి పేజీ తరువాయి)

అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

(మొదటి పేజీ తరువాయి)

శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి

# సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

**స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర**

**జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి**

**హైదరాబాద్,మే12 :** సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బ్లాకులన్నీ మంత్రి కలియ తిరిగారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ల్యాబులు, మెకనైజ్డ్ ల్యాండ్రీ, కిచెన్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్‌కు నీళ్లు, పవర్ సప్లైలో ఎలాంటి ఆటంకం ఉండకూడదని, 24 గంటల సరఫరా ఉండాలని మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ ఉండకూడదని, అన్ని ఫ్లోర్లలో మరోసారి పూర్తిస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ఏరియా, హెల్ప్ డెస్క్, ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ హాల్, ఓపీ కన్సల్టేషన్ రూమ్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ పేషెంట్ వార్డులు, ఫార్మసీ తదితర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. రిజిస్ట్రేషన్ కౌంటర్స్, ఫార్మసీ కౌంటర్స్ పెంచాలని మంత్రి సూచించారు.



సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్ రే, అల్ట్రాసౌండ్ తదితర యంత్రాలను పరిశీలించిన మంత్రి.. అడ్వాన్స్డ్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ యంత్రాలు పూర్తిస్థాయిలో పేషెంట్లకు ఉపయోగపడాలని, ఇందుకు అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలతో హాస్పిటల్‌ను సిద్ధం చేయాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జూన్‌లో సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా వైద్య సేవల ట్రయల్ రన్ జరుగుతోంది.కొన్ని ఫినిషింగ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఆ పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇది వెయ్యి బెడ్ల హాస్పిటల్, ఇందులో 300 ఎమర్జెన్సీ బెడ్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు నిలిపే గొప్ప హాస్పిటల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లా÷-లాంటేషన్ సర్జరీలకు ఈ హాస్పిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఉంటుందని వివరించారు. ఇక్కడే అద్భుతమైన రీసెర్చ్ సెంటర్ అందుబాటులోకి తీసుకొస్తాం అని దామోదర అన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా ఉంటుందని చెప్పింది. ఈ వారం చివరి నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ తెలిపింది. ఓ ప్రకటన జారీ చేసింది.

# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎలోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

# భగీరథకు సిట్ నోటీసులు

● **నేడు విచారణకు రావాలని ఆదేశం**



**హైదరాబాద్,మే12 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజ రు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బాధితురాలి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అనంతరం పోలీసులు ఈ కేసులోని సెక్షన్లను మార్చారు. గతంలో నమోదు చేసిన పోక్సో యాక్ట్ సెక్షన్లను సవరించారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నెల 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాలు ఖరారు అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, క్యూర్ పరిధిలో 5 నుంచి 8 కి.మీ. పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు కేటాస్తామని, ఈ నెల చివరిలోగా హైదరాబాద్ లో ఇళ్ల స్థలాలు కలిగిన వారికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గం యూనిట్ గా స్థలాలు గుర్తించామని, అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా సహించేది లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఘోర బస్సు రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి



**బీదర్, మే12 :** తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బీదర్-జహీరాబాద్ రోడ్డుపై అదుపుతప్పిన కర్ణాటక ఆర్టీసీ బస్సు.. బైక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రయాణికులు.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు సంగారెడ్డి జిల్లా నాల్కల్ కు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు.. బీదర్ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బండి సంజయ్ కుమారుడిని తక్షణమే అరెస్టు చేయాలి

● బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి






**చౌటుప్పల్, మే 12,(వార్త పత్రిక);** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు భగీరథను తక్షణమే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ రోడ్డులో బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగిస్తూ దహనం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. బండి సంజయ్ కుమారుడిపై మైనర్ బాలిక కేసులో ఫోక్సో చట్టం కింద కేసు నమోదైందని, బాధిత కుటుంబం మూడు నెలల క్రితమే ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మైనర్ బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.
మూడు నెలలుగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. నేను నిజాయితీపరుడిని, శ్రీరామ భక్తుడిని అని చెప్పుకునే బండి సంజయ్ ఇప్పుడు సమాధానం చెప్పాలన్నారు. అధికారాలను దుర్వినియోగం చేస్తూ కేసును ప్రభావితం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ పార్టీకి తలవంపు తెచ్చేలా బండి సంజయ్ వ్యాఖ్యలు, ఉన్నాయని అన్నారు.
వెంటనే తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బండి సంజయ్‌కు సహకరిస్తోందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ బీజేపీ రెండూ ఒక్కటేనని విమర్శించారు.
రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. బండి సంజయ్ కుమారుడిని ఎన్కౌంటర్ అయిన చేయాలి లేకుంటే బాధిత మహిళతో వివాహం జరిపించాలని అన్నారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి అన్ని విధాలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను భర్తరఫ్ చేయాలని, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

● చింతాల ఆంజనేయ స్వామి దేవాలయంలో దర్శించుకున్న భక్తులు
● ఆలయాలకు పోటెత్తిన భక్తులు,అన్న ప్రసాద వితరణ



**చండూరు వార్త పత్రిక మే 12 :** చండూరు మున్సిపాలిటీలో అంగడిపేట గ్రామంలో శ్రీ చింతాల ఆంజనేయ స్వామి దేవాలయంలో లోని చింతాల ఆంజనేయస్వామి దేవాలయాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా సర్వాంగ సుందరంగా పూల మాలలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం లో అర్చకులు కమిటీ ఆధ్వర్యంలో, చండూరులో పెరుమాళ్ళ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు , నిర్వహించారు. హనుమాన్ కి అభిషేకం, అర్చనలు, పుష్పార్చన పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. జై హనుమాన్ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది. అన్న ప్రసాదం ప్రజలు స్వీకరించి హనుమాన్ ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే వేసవి తాకిడిని తట్టుకునేందుకు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం దగ్గర చల్లని మజ్జిగ భక్తులకు అందచేసి దాహార్తిని తీర్చారు. విచ్చేసిన భక్తులు ఆలయ కమిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఉచిత సలహాలు మానుకో

● విదేశాంగ వైఫల్యమే సంక్షోభానికి మూలం
● రేవంత్ రెడ్డి హామీలు అమలు జరగాలే
● సీపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
● చమరు నిలువల కోసం యుద్ధం
● కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య
● స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కండి
● రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్






**చౌటుప్పల్, మే 12,(వార్త పత్రిక);** మోది ఉచిత సలహాలు మానుకొని విదేశాంగ వ్యవహారాలను సరిదిద్దుకోవాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం జరిగిన సిపిఐఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. రొడ్డ అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా ఇజ్రా యిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న ఆక్రమణ యుద్ధం ప్రభావంతో దేశంలో పెట్రోల్ డీజి ల్ గ్యాస్ నిత్యవసర ధరల పెరుగుదల కారణం అయినప్పటికీ విదేశాంగ వ్యవహారాలు మోడీ వైఫల్యాలతోనే దేశంలో ఈ పరిస్థితి నెలకొందన్నారు. అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న ఇరాన్ రష్యాతో వ్యాపార సంబంధాలను వదిలేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు మోకారిల్లుతున్నడు తద్వారా అతి చౌక కు రావలసిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడి ధరలు పైపైకి ఎగబాకు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాంగ వైఫల్యం చెంది నేడు మోదీ ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత సలహాలు కాదని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంకోసం కృషి చేయాలి అన్నారు. ఒకప్పుడు చట్టసభల్లో సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రజలకు మేలు జరుగుతుందని అందరు భావించేవాళ్లు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని చట్టసభలు ఏర్పాటు చేసి ప్రజలు సాధించుకున్న హక్కులను హరించడానికి చట్టాలను సవరిస్తున్నారని చెప్పారు. దేశంలో ఉన్న 29 చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారని తద్వారా ప్రజల హక్కులపై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చట్టం, విత్తన చట్టం ద్వారా రైతులకు ఆ చట్టాలు గుది బండగా మారాయని చెప్పారు. దేశంలో మైనార్టీలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు వ్యతిరేకంగా పాలన సాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడని చెప్పారు. దేశంలో డీలిమిటేషన్ చేసి తన అనుకూలమైన ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను పెంచుకునేందుకు మహిళా బిల్లు ముసుగులో ప్రవేశపెట్టి ప్రతిపక్షాల ఐక్యతతో బిల్లు వీగి పోయిందన్నారు. నరేంద్ర మోడీ కార్మిక, మహిళా వ్యతిరేకి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తూ దళితులకు ఇస్తామన్న 12 లక్షల దళిత బంధు కూలీలకు ఇస్తామన్న 12000, కౌలు రైతులకు ఇస్తామన్న 12,500 మహిళలకు ఇస్తామన్న 2500, కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అమలు జరగలేదన్నారు. చమరు నిలువల కోసం యుద్ధం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పెట్టుబడి సామ్రాజ్యవాద దేశాలలో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తమరు నిల్వలు ఉన్న దేశాలపై దాడి చేస్తూ అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దాడి చేస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో సైతం సోషలిస్టు పార్టీ 51% ఓట్లతో ట్రంపు అభ్యర్థిపై గెలుపొందినట్టు చెప్పారు. అమెరికాతో ఉన్న ఆదాని అంబానీల వ్యాపారం కొనసాగించడం కోసం మోదీ ట్రంప్ కు దాసోహం అయ్యారని చెప్పారు. 140 కోట్ల ప్రజల ఆత్మ అభిమానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, అత్యంత సన్నిహితమైన ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ అమెరికా దాడి చేస్తే కనీసం ఖండించే పరిస్థితి లో కూడా మోడీ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాడాల సిద్ధం కండి. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్పాలకుల నిర్లక్ష్యంతో అనాదిగా గ్రామాలలో పాతుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలి. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించినట్లు చెప్పారు. అనేక సమస్యలు బహిర్గతమయ్యాయని అప్పు లేని కుటుంబం ఒక్కడు కూడా లేదని పేర్కొన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు శరణ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,కొండమడుగు నరసింహ,కల్లూరు మల్లేశం, మాటూరి బాలరాజు గౌడ్, జల్లెల పెంటయ్య గుంటూజు శ్రీనివాస్ చారి,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్,గంగాదేవి సైదులు, జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షులు రాగిరి కిష్టయ్య, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు





**చండూరు వార్త పత్రిక మే 12 :** చండూరు మున్సిపల్ కేంద్రంలో చండూర్ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగ అభ్యాసన తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యోగ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్,అధ్యాపకులు బాల సైదులు,పద్మజ,జ్యోతి, ప్రమీల,సంధ్య,సునీత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఎస్పీ శ్రీసుధీర్ రామ్నాథ్ కేకన్ సూచనల మేరకు


● నార్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా డ్రగ్స్ వలన కలిగి నష్టాలను తెలియజేయుటకు ప్రోగ్రాములో భాగంగా మేడారం గ్రామంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది





**ములుగు జిల్లా (ప్రతినిధి)దవార్త పత్రిక :** తాడ్వాయి మండలము లోని నార్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై అచ్చ కమలాకర్ మరియు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తదితరులు పాల్గొని యువతకు తమ వంతుగా వారి సందేశాలను అందించారు అనంతరం టోర్నీలో నార్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నారు ఇందులో రన్నరప్ గా కాల్వపల్లి గ్రామ యువత నిలువగా విజేతగా పడిగాపూర్ గ్రామం యువత నిలిచారు. క్రీడా ప్రతిభావంతులకు ఎస్సై అచ్చ కమలాకర్ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావుతో కలిసి మంగళవారం ట్రోఫీలను అందించి అభినందించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విజేతలు మరింత బాగా ప్రాక్టీస్ చేసి జిల్లాస్థాయిలో నార్లాపూర్ పోలీస్ స్టేషన్ తరపున విజేతలుగా నిలవాలని సూచించారు

# గుండాలలో వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**ఎటపాక ,మే 11, వార్త పత్రిక:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. భద్రాచలం క్షేత్రానికి చెందిన ప్రధాన అర్చకులు కేవీ సుబ్రమణ్య శర్మ, శ్రీరామ్ విశ్వదేవ్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ కార్యక్రమాలు చేపట్టారు. విగ్రహ దాతలు, ఆలయ కమిటీ ధర్మకర్త అధ్యక్షులు ఎడ్ల చక్రవర్తి,నాగముత్యవాణి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, అభిషేకం,హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తోటపల్లి,నెల్లిపాక, పురుషోత్తపట్నం తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ
కార్యక్రమంలో గుండాల ఆలయ కమిటీ ధర్మకర్త ఉ అధ్యక్షులు యడ్ల చక్రవర్తి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏసుపాక రాంబాబు,గౌరవ అధ్యక్షులు రావి మాధవరావు, సహాయ కార్యదర్శి నడిపింటి రవి, గౌరవ సలహాదారులు మామిడి రవి,కోశాధికారి యడ్ల రామ్ సతీష్ కుమార్, కార్యదర్శి నేత్రబోయిన సత్యనారాయణ,ప్రచార కార్యదర్శి జెట్టి కృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు ఎడ్ల బాలాజీ, మామిడి పుల్లారావు,యడ్ల స్వరూప,మారం సంపత్,మాదాసు వెంకన్న,మాచిన రామారావు, మాచిన రమణయ్య, మామిడి నాగయ్య,గోడపర్తి వీరప్రతాప్, మాదినేని మనోజ్,పల్లెల లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదువులలో ములుగు జిల్లాకు ప్రాధాన్యత కల్పించాలి

– టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ డిమాండ్



**ములుగు జిల్లా (ప్రతినిధి)(వార్త పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులలో ములుగు జిల్లా కు ప్రాధాన్యత కల్పించాలి అని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్ డిమాండ్ చేశారు గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ములుగు నియోజకవర్గం నుండి ఇద్దరు రాష్ట్ర చైర్మన్లు ఉండే వాళ్ళు అని మరి ఇప్పుడు ములుగు జిల్లా అంటే ఎందుకు చిన్నచూపు చూస్తున్నారో చెప్పాలి అని డిమాండ్ చేశారు రాష్ట్రము స్థాయిలో ఇచ్చే నామినేట్ పదవులు అయిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ములుగు జిల్లా కు రాకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారు అని తెల్ల బట్టలు వేసుకుంటే ఓర్వడం లేదని ప్రజల అందరికి అర్థం అయింది అని ఓట్ల రూపంలో గట్టిగ బుద్ధి చెప్తారు అని అసలు ములుగు జిల్లా ఇందులో ముఖ్యంగా తాడ్వాయి మండలం వారికీ రాష్ట్ర కార్పొరేషన్ పదవులు ఇవ్వాలి అని కోరారు

# రేల ఉత్సవాలను జయప్రదం చేయండి

## గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర పిలుపు



**ఎటపాక ,మే 11, వార్త పత్రిక:** ఈ నెల 24 25 26వ తేదీల్లో రంపచోడవరంలో జరిగే రేలా ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎటపాకలో ఎంఈఓ-2 సరియం రాజులు రేలా ఉత్సవ పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాక అర్జున్ దొర మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని లక్ష్యంతో ఈ రేలా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక కాలంలో గిరిజన తెగల అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే సంస్కృతి సంప్రదాయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. గిరిజన సమాజాల సంప్రదాయ సాంస్కృతిక వేడుకలే ఈ రేలా ఉత్సవాలని అన్నారు . గిరిజన సంస్కృతి పరిరక్షణ, జానపద కళల ప్రోత్సాహం, సామాజిక ఐక్యత పెంపు, యువతలో సంప్రదాయాలపై అవగాహన కల్పించడం రేలా ఉత్సవాల ముఖ్య ఉద్దేశమనీ అన్నారు. కావున యువత పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాలకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పూణెం వెంకటరావు, బుద్దుల భద్రయ్య, సవలం రాము, సీసం అర్జున్, భీష్మ పాల్గొన్నారు.

# బండి భగీరథ పై పోక్సో కేసు నమోదైన ప్రభుత్వ ఇంకా ఎందుకు చర్యలు తీసుకోలేక పోతుంది

- మంత్రి కొడుకులకు ఒక న్యాయం మధ్య తరగతి వారి కొడుకులకు ఒక న్యాయమా



**వార్త పత్రిక షాద్ నగర్ మే12:** అమ్మాయి లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం తప్పు చేయకపోతే పరరిలో ఉండటం ఎందుకు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మైనర్ బాలికకు జరిగినటువంటి అన్యాయాన్ని చట్టపరంగ బండి భగీరథ పైన కఠిన చర్యలు తీసుకోవాలి బాధ్యతగల పదవిలో ఉన్న బండి సంజయ్ కొడుకు మైనర్ బాలికపై మద్యం తాగించి అత్యాచారం చేయడం చాలా దారుణం ప్రియాంక రెడ్డికి జరిగిన న్యాయం మైనర్ బాలిక విషయంలో ఎందుకు జరగడం లేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉండాలి ఒకపక్క దిశా లాంటి చట్టాలు వస్తున్న మరో పక్క ప్రియాంక రెడ్డిని హతమార్చిన వారికి శిక్షించిన మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదు.భారతదేశంలో భారతమ్మకు అన్యాయం జరిగితే కనీసం న్యాయం చేయలేకపోతున్నారు బిజెపి నాయకులు అలాంటిది రాష్ట్రంలో దేశంలోనే ఉన్న మహిళలకు ఏ విధంగా భరోసా ఇస్తారు అని చెప్పి అడుగుతా ఉన్నాం భేటీ పడావో బేటి బచావో అని అంటూనే మరోపక్క కేంద్ర మంత్రి తనయుడు మైనర్ బాలిక పట్ల ప్రవర్తించిన తీరు దుర్మార్గమైన చర్య.కాబట్టి ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వం బండి సంజయ్ మంత్రి పదవి నుంచి తప్పించాలి అలాగే రాజ్యాంగబద్ధంగా బండి భగీరథ పైన చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుతున్నాం.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాం అని తెలియజేస్తున్నాం.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి తొలగించాలి


- సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్



**వార్త పత్రిక షాద్ నగర్ మే 12:** కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిపిఎం పార్టీ షాద్నగర్ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి బేటి బచావో బేటి పడావో అంటున్నాడు మరో పక్క ప్రధానమంత్రి క్యాబినెట్లో ఉన్న మంత్రి మాత్రం భేటీపై మైనర్ అమ్మాయిలపై అత్యాచారం చెయ్యి అని తన సొంత కొడుకును ఎలా ప్రోత్సహిస్తున్నాడు అలా ప్రోత్సహించడమే కాకుండా చట్టం తన చేతుల్లో ఉందని నేరం చేసిన తన కుమారుడిని దేశం దాటించే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు అదేవిధంగా దేశంలో అత్యున్నత సాయి లో పదవిలో వున్న వారే ఇలా తమ కుమారులను తయారు చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు నేరం చేసిన తమ కుమారుడు బండి భగీరథను పోలీసులకు అప్పగించి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవి ధంగా పోలీసులు ఈ కేసును పక్కదారి పట్టకుండా నాయబద్ధంగా వ్యవహరించి నిందితునికి వెంటనే పట్టుకొని శిక్ష పడే విధంగా వ్యవహరించాలని ఆయన పోలీసులను కోరారు నిందితుడు ఎంతటి పెద్దవాడైనా సరే విచారణ వేగవంతంగాచేసి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# తీవ్రమైన వడగాలుల హెచ్చరిక

- తెలంగాణ ప్రజలారా, మే 14 నుండి మే 21 వరకు తెలంగాణలో సుదీర్ఘ వడగాలులకు సిద్ధంగా ఉండండి




**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :** రెడ్ మార్క్ చేసిన జిల్లాల్లో మే 14 నుండి తీవ్రమైన వేడి ఉంటుంది, కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 47లీజ కి కూడా చేరవచ్చు

ఈ రోజుల్లో వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంది తెలంగాణ ప్రజలు ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ వాసులు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలను మానుకోవాలని విజ్ఞప్తిహైదరాబాద్ ఈఉష్ణోగ్రతలు 42-44లీజ వరకు ఉండవచ్చు. దయచేసి అప్రమత్తంగా ఉండండి

# ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం



**ఎటపాక, మే 11 , వార్త పత్రిక:** ఎటపాక మండలం బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయంలో భక్తులకు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఇకపై ప్రతి సోమవారం నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :** తేదీ;12-05-2026 మంగళ వారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన గొంది ప్రమీల కూతురు వివాహం సందర్భంగా అమ్మాయిని పెళ్లికూతురుని చేసే కార్యక్రమానికి ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి హాజరైకాబోయేపెళ్లికూతురుని ఆశీర్వదించారు ఈకార్యక్రమంలో మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విఐపి మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు శ్రీ మున్నా లాయర్, తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌తో భేటీ

**హైదరాబాద్:** విఐపి మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ అయిన శ్రీ మున్నా లాయర్, ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో తెలంగాణ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్‌ను లాంఛనంగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఉన్నత స్థాయి సమావేశంలో, రాష్ట్ర పోలీస్ దళానికి నాయకత్వం వహించిన శ్రీ సి.వి. ఆనంద్‌కు శ్రీ మున్నా తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ చర్చలో పలు కీలక అంశాలపై దృష్టి సారించారు, వాటిలో కొన్ని:పౌర స్వేచ్ఛల పరిరక్షణ: పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణను నిర్ధారించడానికి, చట్ట అమలు సంస్థలు మరియు మానవ హక్కుల కార్యకర్తల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం.చట్టపరమైన అవగాహన: ప్రజలకు వారి చట్టపరమైన హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి ఉమ్మడి కార్యక్రమాల ఆవశ్యకత.



సామాజిక న్యాయం: అణగారిన వర్గాల వారి సమస్యలను పరిష్కరించడం మరియు పోలీసు వ్యవస్థ సమాజంలోని అన్ని వర్గాలకు పారదర్శకంగా, అందుబాటులో ఉండే సంస్థగా ఉండేలా చూడటం.ఈ సందర్భంగా శ్రీ మున్నా లాయర్ మాట్లాడుతూ, "శ్రీ సి.వి. ఆనంద్ గారి దార్శనిక నాయకత్వంలో, తెలంగాణ పోలీసులు ప్రతి వ్యక్తి మానవ హక్కుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూనే, శాంతిభద్రతలను కాపాడటంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతారని మాకు పూర్తి విశ్వాసం ఉంది. సురక్షితమైన, మరింత న్యాయమైన సమాజాన్ని నిర్మించాలనే ఈ శాఖ యొక్క లక్ష్యానికి మా సంఘం మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న వీఐపీ మానవ హక్కుల సంఘం ప్రయత్నాలను డీజీపీ అభినందించారు మరియు పరిపాలనకు సహాయపడటంలో న్యాయవాద వర్గం చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షైఖ్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా నియమితులైన పి.వి. శ్రీనివాస్ రావును కలిసి అభినందించారు

**హైదరాబాద్:** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మరియు అంతర్జాతీయ సామాజిక కార్యకర్త షైఖ్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా ప్రతిష్టాత్మక పదవికి నియమితులైన పి.వి. శ్రీనివాస్ రావును కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన చాంద్ పాషా, తన సామాజిక మరియు రాజకీయ ప్రయాణంలో పి.వి. శ్రీనివాస్ రావు అందించిన నిరంతర సహాయం మరియు ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. తాను 2007 ప్రాంతంలో దుబాయ్ నుంచి తిరిగి వచ్చినప్పుడు, పి.వి. శ్రీనివాస్ రావు రాజ్ న్యూస్‌లో చీఫ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న సమయంలో తమ పరిచయం ప్రారంభమైందని తెలిపారు.తన ప్రయాణం గురించి మాట్లాడుతూ, ఆ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు అత్యంత తీవ్రమయ్యాయని, ముఖ్యంగా విదేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను భారత్‌కు తీసుకురావడం వంటి అంశాలు పెద్ద సవాలుగా మారాయని అన్నారు. ఆ సమయంలో పి.వి. శ్రీనివాస్ రావు మరియు రాజ్ న్యూస్ మీడియా బృందం గల్ఫ్ సంబంధిత సమస్యలను టెలివిజన్ మరియు వార్తల ద్వారా ప్రాధాన్యంగా చూపించి ఎంతో సహకారం అందించారని చెప్పారు.అంతేకాకుండా, తెలంగాణ ఉద్యమ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు ప్రధాన ప్రజా సమస్యగా మారాయని, రాజ్ న్యూస్ టీవీ రిపోర్టర్లు, బ్యూరో సభ్యులు మరియు గ్రౌండ్ లెవల్ జర్నలిస్టులు తన ప్రయత్నాలకు బలమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి సహకారం మరియు మీడియా ప్రచారంతో గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలంగాణ ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశంగా మారాయని చెప్పారు. కష్టకాలంలో ఎల్లప్పుడూ తనను ప్రోత్సహించి, అండగా నిలిచిన పి.వి. శ్రీనివాస్ రావుకు చాంద్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.అనేక సంవత్సరాలు గడిచినా తమ అనుబంధం ఇప్పటికీ ఫోన్ కాల్స్, వాట్సాప్ సంభాషణలు మరియు నిరంతర సంప్రదింపుల ద్వారా కొనసాగుతోందని తెలిపారు. పి.వి. శ్రీనివాస్ రావు అందించిన ప్రోత్సాహం మరియు సహకారంతో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం మరియు సామాజిక సేవల కోసం పనిచేసే పలు ఎన్‌జీఓలను స్థాపించి విస్తరించగలిగానని చాంద్ పాషా పేర్కొన్నారు.




పి.వి. శ్రీనివాస్ రావు అంకితభావం మరియు ప్రజాసేవను ప్రశంసిస్తూ, అనేక సంవత్సరాల కృషి మరియు నిబద్ధత తర్వాత ఆయనకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పదవి లభించిందని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజలకు మరియు మీడియా రంగానికి ఆయన అంకితభావంతో సేవలందిస్తున్నారని చెప్పారు.జగిత్యాలలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల గురించి మాట్లాడుతూ, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి మరియు సంజయ్ కుమార్‌కు సంబంధించిన రాజకీయ పరిస్థితుల కారణంగా తాను క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నానని చాంద్ పాషా వెల్లడించారు. అయోమయం మరియు భావోద్వేగ ఒత్తిడితో దాదాపు మూడు నెలల పాటు తాను నిర్ణయం తీసుకోలేకపోయానని, చివరికి పూర్తిగా ఆలోచించకుండా రాజీనామా సమర్పించానని తెలిపారు.అయితే, ఈ విషయం తెలుసుకున్న వెంటనే పి.వి. శ్రీనివాస్ రావు వ్యక్తిగతంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లవద్దని సూచించారని చెప్పారు. తనలాంటి నిజాయితీ గల మరియు అంకితభావంతో పనిచేసే నాయకులు పార్టీలో కొనసాగాలని, నిజమైన సేవ మరియు కట్టుబాటు ఎప్పటికైనా గుర్తింపు పొందుతాయని శ్రీనివాస్ రావు ప్రోత్సహించారని చాంద్ పాషా తెలిపారు.దీనికి అనంతరం చాంద్ పాషా తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్ భాస్కర్‌ను కలిసి మాట్లాడారని, వారు కూడా పార్టీకి రాజీనామా చేయవద్దని తనను ఒప్పించారని చెప్పారు. గల్ఫ్ వలస కార్మికులు మరియు ఎన్ఆర్ఐలకు సంబంధించిన అంశాలపై తన పని ఎంతో విలువైనదని ప్రశంసిస్తూ, అదే దిశగా కొనసాగాలని సూచించారని తెలిపారు. చివరికి తన రాజీనామా లేఖను ఆమోదించలేదని, తాను కూడా కాంగ్రెస్ పార్టీలోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.సమాజం కోసం నిజాయితీగా పనిచేసే వారు అనేక సవాళ్లు మరియు అపార్థాలను ఎదుర్కొంటారని, కానీ చిన్న చిన్న రాజకీయ సమస్యలతో నిరుత్సాహపడకూడదని సీనియర్ నాయకులు తనకు సూచించారని గుర్తు చేసుకున్నారు. వారి మార్గదర్శకత్వంతో ప్రేరణ పొందిన తాను కాంగ్రెస్ పార్టీ మరియు దాని ఎన్ఆర్ఐ విభాగం ద్వారా ప్రజాసేవను కొనసాగించేందుకు మళ్లీ కట్టుబడి ఉన్నానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే తనకు మద్దతుగా నిలిచిందని, మీడియా నుంచి కూడా బలమైన సహకారం లభించిందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాల కోసం ?1 లక్ష పరిహార పథకం మరియు ఎన్ఆర్ఐ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమాలు అనేక గల్ఫ్ వలస కుటుంబాలకు ఉపయోగపడ్డాయని చెప్పారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాధిత కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని ?5 లక్షల వరకు పెంచారని తెలిపారు. అలాగే తాను ప్రస్తుతం మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ప్రజా మరియు ఎన్ఆర్ఐ సమస్యలపై చురుకుగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.అదే సమయంలో స్థానిక రాజకీయ పరిస్థితులు మరియు అపార్థాలు తనను భావోద్వేగంగా బాధించాయని అంగీకరించారు. ఒక సీనియర్ పార్టీ కార్యకర్తగా గ్రామీణ స్థాయిలో పనిచేసే నాయకుల కృషికి సరైన గౌరవం మరియు గుర్తింపు లభించాలని తాను భావిస్తున్నానని తెలిపారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పనిచేయలేదని, గల్ఫ్ వలస కార్మికులు మరియు సమాజం కోసం చేసిన సేవకు గుర్తింపు మాత్రమే ఆశించానని స్పష్టం చేశారు.

చివరిగా చాంద్ పాషా మాట్లాడుతూ, అన్ని నిరాశలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగంలో మళ్లీ పూర్తిస్థాయిలో చురుకుగా పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. గతంలోలాగే గల్ఫ్ వలస కార్మికులు మరియు ప్రజలకు అదే అంకితభావం మరియు నిబద్ధతతో సేవలను కొనసాగిస్తానని చెప్పారు.

# గన్నవరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఎటపాక, మే 12 , వార్త పత్రిక:** ఎటపాక మండలంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గన్నవరం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి.

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమత్ కవచ హవనం, ప్రత్యేక యజ్ఞాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కందుకూరి స్వర్ణ, వల్లభనేని సత్యనారాయణ, రమణమ్మ, గర్నెటీ రమేశ్, జయప్రద, ములిశెట్టి శ్రీను, బొల్లా నాగేష్, సరిత సత్యరాజు, తలగని రవికుమార్, జ్యోష్ణ, కరి సీతామహాలక్ష్మి, నంజాల భాస్కర్, రాధ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు

# వేసవిలో వచ్చే అసిడిటీ, జీర్ణ సమస్యలను తగ్గించి శరీరాన్ని చల్లబరిచే పదార్థాలు ఇవి..!

రాత్రిపూట ఛాతిలో మంట, గొంతు వరకు వచ్చే ఆమ్లత్వం (అసిడిటీ) సమస్య చాలామందిని ఇబ్బంది పెడుతోంది. ముఖ్యంగా మసాలా ఎక్కువగా ఉన్న ఆహారం తిన్న తర్వాత లేదా ఆలస్యంగా భోజనం చేసినప్పుడు ఈ సమస్య మరింత పెరుగుతుంది. ఇలాంటి సమయంలో చాలామంది అంటాసిడ్లపై ఆధారపడుతుంటారు. అయితే సంప్రదాయ భారతీయ ఇంటి చిట్కాలలో ఒకటైన చల్లటి పాలు -- గుల్కంద్ మిశ్రమం కూడా ఈ సమస్యకు ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ చిట్కా ఇప్పుడు మళ్లీ ప్రాచుర్యం పొందుతోంది. అయితే అసలు ఈ కలయిక నిజంగా అసిడిటీని తగ్గించగలదా? దాని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలేమిటో పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.పాలు సహజ అంటాసిడ్..పాలను సహజ అంటాసిడ్‌గా చాలా కాలంగా ఉపయోగిస్తున్నారు. పాలలో ఉండే కాల్షియం కార్బొనేట్ పొట్టలో అధికంగా ఉత్పత్తి అయ్యే ఆమ్లాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చల్లని పాలను తాగడం వల్ల రెండు ప్రధాన ప్రయోజనాలు లభిస్తాయి. మొదటిది, ఇది పొట్టలోని అదనపు ఆమ్లాన్ని తాత్కాలికంగా సమతుల్యం చేస్తుంది. దీంతో ఛాతిలో మంట తగ్గుతుంది. రెండవది, చల్లని పాలు గొంతు, ఆహారనాళంలో ఏర్పడిన మంటను తగ్గిస్తాయి. ఇది ఒక రకమైన రక్షణ పొరలా పనిచేసి ఆమ్లం నేరుగా కణజాలాన్ని తాకకుండా చేస్తుంది. అయితే అసిడిటీ సమస్య ఉన్నవారు పూర్తి కొవ్వు ఉన్న పాలకు బదులుగా తక్కువ కొవ్వు (లో-ఫ్యాట్) లేదా స్కిమ్డ్ మిల్క్ తీసుకోవడం మంచిదని



నిపుణులు సూచిస్తున్నారు. అధిక కొవ్వు ఉన్న పాలు జీర్ణక్రియను నెమ్మదింపజేసి మరింత ఆమ్ల ఉత్పత్తికి కారణమయ్యే అవకాశం ఉంటుంది.

శరీరాన్ని చల్లబరిచే గుల్కంద్..ఇక గుల్కంద్ శరీరానికి సహజ చల్లదనాన్ని అందిస్తుంది. గుల్కంద్ అనేది ఎండబెట్టిన గులాబీ రేకులు, చక్కెరతో తయారుచేసే తీపి పదార్థం. ఆయుర్వేదంలో దీనిని శరీరంలోని అధిక వేడిని తగ్గించే సహజ శీతల పదార్థంగా భావిస్తారు. గులాబీ రేకుల్లో ఉండే వోలటైల్ ఆయిల్స్, టానిన్స్ స్వల్ప యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే మంట భావాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గుల్కంద్‌ను పాలలో కలిపి తీసుకుంటే కేవలం రుచి మాత్రమే కాకుండా శరీరానికి చల్లదనం కూడా అందుతుంది. ఇంకా గుల్కంద్ స్వల్ప సహజ విరేచన గుణాన్ని కలిగి ఉంటుంది. మలబద్ధకం లేదా మందగించిన జీర్ణక్రియ వల్ల కూడా రాత్రిపూట అసిడిటీ పెరిగే అవకాశం ఉంటుంది. గుల్కంద్ జీర్ణక్రియను మెరుగుపరచి గ్యాస్, ఆమ్లం పైకి రావడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

రాత్రి సమయంలో తీసుకుంటే..అసిడిటితో బాధపడే వారు ఈ మిశ్రమాన్ని రాత్రి సమయంలో తీసుకోవడం మంచిది. రాత్రివేళల్లో నిద్రిస్తున్నప్పుడు గురుత్వాకర్షణ ప్రభావం తగ్గిపోవడంతో పొట్టలోని ఆమ్లం సులభంగా ఆహారనాళంలోకి చేరే అవకాశం ఉంటుంది. అందుకే అసిడిటీ సమస్య రాత్రివేళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. నిద్రకు సుమారు 30 నిమిషాల ముందు చల్లని పాలలో ఒక టీ స్పూన్ గుల్కంద్ కలిపి తాగితే జీర్ణాశయంలోని పీహెచ్ స్థాయిలు కొంతవరకు సమతుల్యం అవుతాయి. అలాగే గుల్కంద్‌లో ఉండే సహజ గ్లూకోజ్ శరీరానికి స్వల్ప శక్తిని అందించి రాత్రి శరీర మరమ్మత్తు ప్రక్రియలకు సహాయపడుతుంది. అయితే ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు. ఈ పానీయం కొందరికి ఉపశమనం ఇచ్చినా, అందరికీ అనుకూలం కావాల్సిన అవసరం లేదు.అలర్జీలు ఉంటే వద్దు..పాలకు అలర్జీ లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారిలో గ్యాస్, పొట్ట ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. గుల్కంద్‌లో చక్కెర అధికంగా ఉండటం వల్ల మధుమేహం ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.

# భౌరంపేట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

● జిల్లా టాపర్‌కు రూ.50 వేల బహుమతి





వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 12:కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి లక్ష్మీనారాయణకు రూ.50 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. మండల స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.30 వేల నగదు బహుమతి ప్రదానం చేశారు. 500కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున, 490కు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం భౌరంపేట్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, నాయకులు మన్నే శేఖర్ ముదిరాజ్, మిద్దెల మల్లారెడ్డి, కటకం విరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

● బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచన

వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 12:ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు. 129వ డివిజన్ పరిధిలోని టీఎస్ఎస్‌సీ కాలనీలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్‌తో కలిసి




కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బూత్ ఇన్‌చార్జీలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఓట్ల మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.
బస్తీలలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ సమయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ నాయకులు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మహిళా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మాత మారెమ్మ, సేవాలాల్ మహారాజ్, ఆంజనేయస్వామి వారి 18వ బ్రహ్మోత్సవాలు ఘనంగా


– బోట్లవాని తండ గ్రామపంచాయతీలో





వికారాబాద్ జిల్లా (ప్రతినిధి) కొడంగల్ వార్తాపత్రిక : ఈరోజు బొంరాస్ పేట్ మండలం గ్రామపంచాయతీ బోట్లవాని తండా లో శ్రీ మాత మారెమ్మ, సేవాలాల్ మహారాజ్, ఆంజనేయస్వామి వారి 18వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈరోజు మూడవరోజు మంగళ హారతి, నేవిద్యం, పల్లకి సేవ ఊరేగింపు, బోనాలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చందర్ నాయక్, శంకర్ నాయక్, ఆలయం పూజారి సత్తిపంతుల్ , తాండ ఆలయం పూజారి రవి నాయక్ , దేశ్యా నాయక్, మరియు తండా సర్పంచ్ బాలు నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్, మరియు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి, రైతు సమన్వయ కమిటీ మహేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, శ్రావణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య,మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, మరియు తండావాసులు కాలు నాయక్, కిషన్ నాయక్, సూర్య,రాజు, ఫుల్ సింగ్, రమేష్, గోపాల్,నాని, రాహుల్ ,శంకర్, విజయ్ , హనుమంతు, నరేష్, తండావాసులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రబీ 2025-26 మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణ పై ముఖ్యమంత్రి సమీక్ష





వార్త పత్రిక షాద్ నగర్ మే12:మంగళవారం రబీ 2025-26 మక్కజొన్న కొనుగోలు మరియు వరి ధాన్యం సేకరణపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, దనసరి అనసూయ, ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు తో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో బాధ్యత, జవాబుదారీతనం స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలన్నారు. ధాన్యం రవాణా వేగవంతం చేయడానికి రవాణా శాఖ కమిషనర్ సహకారంతో మరిన్ని వాహనాలను వినియోగంలోకి తీసుకురావాలి, హమాలీలను అవసరమైన సంఖ్యలో నియమించి, వారికి తగిన పారితోషికం చెల్లించాలని సూచించారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పనులు వేగంగా జరిగేలా చూడాలి, ప్రతి కొనుగోలు కేంద్రానికి బాధ్యతాయుత అధికారిని నియమించి, పూర్తి బాధ్యత కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.
బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను రప్పించకుండా స్థానిక హమాలీల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లర్ల నుంచి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు. లారీలపై మాత్రమే ఆధారపడకుండా, సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను కూడా వినియోగించాలని అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో మరిన్ని టార్పాలిన్లను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక అధికారిని నియమించి, అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా అధికారులు ప్రతిరోజూ కొనుగోలు ప్రక్రియపై నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రతిరోజూ సమీక్షిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పనుల్లో జాప్యం జరిగితే లేదా రైతులు ఆందోళనలు చేపడితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలన్నారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలి, ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దు, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దు, ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్ ను ఆదేశించారు.సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని, ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదన్నారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలి. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్ ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలి. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్ కు తరలించేలా ప్రణాళికలుండాలి. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలి. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్ కు రిపోర్ట్ పంపించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రియాజొద్దీన్, పిడి డీఆర్డీఏ శ్రీలత, డీసీసీఓ సుధాకర్, సంబంధిత అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా

# సెంట్రింగ్ పనుల బంద్

● శ్రమకు తగ్గ ఫలితం దక్కాలి..
● సెంట్రింగ్ కార్మికుల రేట్లు పెంచాలని డిమాండ్




హైదరాబాద్: భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు శ్రమ కు తగ్గ ఫలితం దక్కాలి,ఈఎస్ఐ, ప్రమాదవ శాత్తు మరణిస్తే ప్రభుత్వం పదిలక్షల ఎక్స్‌క్రెషియో ను 20 లక్షలకు పెంచాలని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, అరికేపూడి గాంధీ కి ఆల్విన్ కాలనీ డివిజన్ శ్రీ గణేష్ సెంట్రింగ్ వెల్ఫర్ అసోసియేషన్ ఎల్లమ్మబండ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.మంగళవారం అధ్యక్షుడు కె.మల్లేష్,జనరల్ సెక్రెటరీ పి.ఈశ్వర్ పత్రం అందించి మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు జీవితాలు దుర్భారంగా మరాయని,నిత్యావసరాలు రేట్లు పెరుగుతున్న సమయం లో శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని సెంట్రింగ్ కార్మికుల రేట్లు పెంచే వరకు తాము పనులు నిలిపివేస్తామని తెలిపారు .న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ నెల 16లోపు సమస్య లను పరిష్క రించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా సెంట్రింగ్ పనులు బంద్ చేస్తామని వినతిపత్రం లో పేర్కొన్నారు. స్పందించిన గాంధీ న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
కార్యక్రమం లో సెంట్రింగ్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

● మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూర్ వార్త పత్రిక మే 12 : చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చాలామంది బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అన్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీస్ శాఖ వారు బెల్ట్ షాపులపై నిఘా పెట్టాలని, నిర్వహించిన వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించి, బైండోవర్లు చేయాలని అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధులలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ఉదయం 05:00 గంటల నుండి మద్యం సేవించి చాలామంది మద్యానికి బానిసలు అయ్యారని అన్నారు. మద్యానికి బానిస కాకుండా కుటుంబాలు మరియు సమాజం బాగుండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నిత్యం బెల్ట్ షాపుల నివారణకు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి శేఖర్, కలిమికొండ పారిజాత జనార్ధన్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,బుషిపాక వాసు, కటకం రమేష్, కొండ్రెడ్డి మధు,
సామ సుజాత యాదవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, సలీమా షరీఫ్, మొగదాల వెంకన్న ఉన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి..



రంగారెడ్డి జిల్లా గండిపేట్ (ప్రతినిధి) : వార్తా పత్రిక శ్రీ బాలాంజనేయ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి అలంకరణ, మరియు చంద్రం, భజన కార్యక్రమం ,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . పూజ అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు శ్రీ బాలాంజనేయ భక్త సమాజం వారు హనుమాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంతంగి చెక్‌పోస్ట్ వద్ద పశువుల అక్రమ రవాణా పట్టివేత



చౌటుప్పల్, మే 12,(వార్త పత్రిక);పంతంగి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 23 పశువులను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. తేదీ 11-05-2026న ఎస్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏ. నరేష్ (ఎజ 2314), ఏఆర్‌పీసీ 7967 సీతారాం రెడ్డి పెట్రోమొబైల్-01లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు 06-05-2026న ఉదయం 4.30 గంటల సమయంలో పంతంగి చెక్‌పోస్ట్ వద్ద పీసీ 4618 శ్రీనుతో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో భాగంగా యా12ఖణ 6308 నంబర్ గల డీసీఎం వాహనాన్ని ఆపి పరిశీలించగా అందులో 10 ఆవులు, 4 ఎద్దులు, 4 మగ దూడలు, 5 ఆడ దూడలు మొత్తం 23 పశువులు ఉన్నట్లు గుర్తించారు.వాహన డ్రైవర్‌ను విచారించగా అతను రమావత్ శరత్‌కుమార్ (25), తండ్రి మృతుడు శంకర్, చెన్నారెడ్డిగూడెం, మంచాల మండలం, రంగారెడ్డి జిల్లా వాసి అని తెలిపాడు. దాసరి వీరబాబు ఆదేశాల మేరకు జగ్గంపేట సంతలో పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించాడు. డీసీఎం వాహన యజమాని పత్లావత్ రాజు, తండ్రి సుకియా, నాంపల్లి, హైదరాబాద్‌కు చెందినవాడిగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చౌటుప్పల్ సీఐ జి. మన్మధ్ కుమార్ తెలిపారు

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అమృతం వీర ఎన్నిక

- అమృతం వీరకు ఘన సన్మానం చేసిన జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్
- హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి




**వార్త పత్రిక షాద్ నగర్ మే12:**హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అమృతం వీర ఎన్నిక కావడంతో పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ అమృతం వీరని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ సెక్రటరీ చంద్రయ్య, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వెనకబడిన వర్గాలైన దీజ, ాజ, ాు, ాదీజ ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అమృతం వీర మాట్లాడుతూ..మానవ హక్కుల పరిరక్షణే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఆత్మీయత గల స్నేహానికి కులం మతం డబ్బు హోదా లేదు



**వార్త పత్రిక షాద్ నగర్ 12:** చిన్న వయసైన అందరిలో కలిసి ఉండే మంచి మనసులు మా సోదరుడు మనమందరం ఒకటే అనే నినాదం లో ఉండే మా ఆత్మీయ మిత్రుడు శ్రవణ్ గౌడ్ జర్నలిస్ట్.అభిమాన మిత్రుడు మధుచారి ఆత్మీయత స్నేహబంధం స్నేహ బృంద శుభాకాంక్షలు ఆత్మీయ మంగళవారం గా కలిసి స్నేహితుల విలువలను చాటుతున్న స్నేహితులు రంగా రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గ లొ స్నేహితుల దూర విలువలను మనసుకు దగ్గరగా జీవితంలో స్నేహం అనేది దేవుడిచ్చిన గొప్ప వరం. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నిజమైన స్నేహితుల విలువను తెలిపే కొన్ని అద్భుతమైన తెలుగు సంప్రదాయం ఇక్కడ ఉన్నాయి:"సంతోషంలో తోడుండే వాళ్ళు చాలామంది ఉంటారు, కానీ కష్టంలో తోడుండే వాడే నిజమైన స్నేహితుడు."""కులం, మతం, పేద, ధనిక అనే భేదాలు చూడనిది, బంధుత్వం కన్నా గొప్పది 'స్నేహం' ఒక్కటే. విలువైనది స్నేహం ఒక్కటే! నీ కన్నీళ్ల విలువ తెలిసినవాడే నిజమైన మిత్రుడు."""నువ్వు లేకపోతే నేను లేను అనేది 'ప్రేమ'.. నువ్వుండాలి నీతో పాటు నేనుండాలి అనేది 'స్నేహం'."""చీకటిపడితే మన నీడే మనల్ని వీడుతుంది, కానీ నిజమైన స్నేహం ఎప్పుడూ మనతోనే ఉంటుంది."""నీకు ఎదురయ్యే ఆపద ముందు నేనుంటా! అని భుజం తట్టి ధైర్యం చెప్పేవాడే ప్రాణ స్నేహితుడు."""నీ చిరునవ్వును చూసి సంతోషించేవారి కంటే, నీ కన్నీటిని తుడిచేవారే నీ నిజమైన స్నేహితులు." గుడ్ ఫ్రెండ్స్.. మధుసూదన్ చారి, ఖలీమ్ భాయ్, పాషా బాయ్, మలేష్ ముదిరాజ్,భాస్కర్,రామాంజనేయులు యాదవ్, నాగేష్ ముదిరాజ్, విటల్ ముదిరాజ్, సునీల్ ముదిరాజ్,మల్మీ.. స్నేహబంధం.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 12 :** మండల పరిధిలోని అమ్మపల్లి వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మండల పరిధిలోని అమ్మ పని దేవాలయం అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మ కర్త, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు కేటాయించాలని వేం కి సిపిఐ వినతి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్.రెడ్డి



**వార్త ప్రతిక:-కురవి :**రాజ్యసభ సభ్యులు ఎన్నికై కొరివికి మొదటిసారి వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చిన వేం నరేందర్ రెడ్డి ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్.రెడ్డి.మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కొరవి ఆలయ అభివృద్ధిలో భాగంగా చెరువు సుందరీ కరణ గెస్ట్ హౌస్ నిర్మాణం మాడవీధుల అభివృద్ధి ఆధునిక సౌకర్యాలతో సత్రాలు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి 50 కోట్ల నిధులను విడుదల చేసే విధంగా ప్రయత్నం చేయాలని సిపిఐ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య కలగూర నాగరాజు, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





**వార్త పత్రిక షాద్ నగర్ మే12:**దక్షిణ తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు.దక్షిణ తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సులో పాల్గొనడానికి మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కు, సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, దక్షిణ తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమ తమ జిల్లాలలో స్థానిక సంస్థల పని తీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు.
ఈ సదస్సులో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కిరణ్మయి, దక్షిణ జిల్లాల అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జి.ఫణీంద్ర రెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ సీ.ఈ.ఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డిపిఒలు, డీఎల్పీఓలు, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

- రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మే 12 :** దక్షిణ తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు.దక్షిణ తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సులో పాల్గొనడానికి మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కు, సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.
మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, దక్షిణ తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమ తమ జిల్లాలలో స్థానిక సంస్థల పని తీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. ఈ సదస్సులో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కిరణ్మయి, దక్షిణ జిల్లాల అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జి.ఫణీంద్ర రెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ సీ.ఈ.ఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డిపిఒలు, డీఎల్పీఓలు, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- మండలాల అభివృద్ధికి సహకరించాలి
- కలెక్టర్ ను కోరిన ఝాన్సీ రెడ్డి





**వార్త ప్రతిక :-తొర్రూరు :**వరి, మొక్కజొన్నల కొనుగోలు వేగవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను తొర్రూరు, పెద్ద వంగర మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించారు.తొర్రూరు, పెద్ద వంగర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లలో తలెత్తుతున్న సమస్యలను ఝాన్సీ రెడ్డి కలెక్టర్ కు వివరించారు.లారీలు వచ్చేలా, గన్ని సంచుల కొరత తీర్చేలా చూడాలని కోరారు. పంట కొనుగోలు అనంతరం రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.కొనుగోలు ప్రక్రియ, పారదర్శకంగా వేగవంతంగా జరగాలని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు వేగవంతం చేశామని, చివరి గింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, దానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని విజయవంతంగా ప్రజలకు చేరవేయడంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలు అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అడుగులు వేద్దామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చెవిటి సుధాకర్, రవీంద్ర చారి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజా కల్పన, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, హరికృష్ణ, గిరిధర్, ఎర్రం రాజు రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించాలి

వార్త ప్రతిక :-తొర్రూరు :తాటి చెట్టు పైనుండి కిందపడి గాయాలపాలయ్యే గీతా కార్మికులకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.సన్నూరు గ్రామానికి గీతా కార్మికుడు తాండాల సుధాకర్ గౌడ్ తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలై తొర్రూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం గౌడ సంఘాల నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.
కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.గీతా కార్మికునికి కాలు మడిమ, ఛాతి ఎముకలు విరిగి ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... గీతా కార్మికులు ప్రాణాపాయ స్థితిలో తాటి చెట్ల నుండి కల్లు తీస్తున్నారని, అనేకమంది చెట్టు ఎక్కే క్రమంలో కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజానికి ఆరోగ్యకరమైన కల్లు, నీరాను అందించే గీతా కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. ఆసుపత్రుల పాలయ్యే గీతా కార్మికులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని,



వారికి ఆరోగ్య శ్రీ కింద అన్ని రకాల చికిత్సలు పూర్తిగా ఉచితంగా చేయాలని కోరారు.ఈ పరామర్శలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండి వీరేందర్ గౌడ్,నాయకులు సురేష్ గౌడ్, కమలాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా షాబాద్ లో హనుమాన్ శోభాయాత్ర

**- జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగిన రామాలయం.. భారీగా తరలివచ్చిన భక్తులు**




షాబాద్ : మే 12.(వార్త పత్రిక) :షాబాద్‌లోని రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, భక్తుల కోసం ఆలయ కమిటీ తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసింది. చిన్నారులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం సాయంత్రం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర ఘనంగా సాగింది. డప్పు వాయిద్యాలు, భజనలు, శ్రీరామ నామస్మరణల మధ్య శోభాయాత్ర పట్టణ వీధుల్లో కొనసాగగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారీ భక్తజన సందోహం మధ్య హనుమాన్ జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# రాజ్యసభసభ్యునిగా ఎన్నికైన అనంతరం తొలిసారి కురవి మండలకేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయానికి వచ్చిన వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



వార్త ప్రతిక :-కురవి :మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకదృష్టి నిలపాలని.., దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ ల డిమాండ్ లను నెరవేర్చడంలో, ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు.., మహబూబాబాద్ జిల్లావాసిగా మన జిల్లా జర్నలిస్టుల కలలను సాకారం చేయాలని కోరిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.కురవి దేవాలయ అభివృద్ధికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించి కలకాలం గుర్తుండేలా రూ.50కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని రాజ్యసభసభ్యులు వేం నరేందర్ రెడ్డిని. కోరిన .టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.సానుకూలంగా స్పందించిన యంపి వేం నరేందర్ రెడ్డి.ప్రతి.అంశాన్ని.ప్రత్యేకంగా.చర్చిద్దామని, మహబూబాబాద్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అభివృద్ధి కి తనవంతు సహకారం తప్పకుండా ఉంటుందన్న యంపి వేం నరేందర్ రెడ్డి.ఆయన వెంట ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమామురళీనాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న చిన్న అలవాట్లను పాటిస్తే.. మోకాళ్ల నొప్పులు రాకుండా చూసుకోవచ్చు..



మోకాళ్ల నొప్పి ప్రస్తుతం యుక్త వయస్సు వారి నుంచి పెద్దల వరకు అందరినీ వేధిస్తున్న సాధారణ ఆరోగ్య సమస్యగా మారింది. నడక, మెట్లు ఎక్కడం, వ్యాయామం చేయడం, కూర్చుని లేవడం వంటి ప్రతి రోజువారీ కదలికలో మోకాళ్ల పాత్ర ఎంతో కీలకం. అందువల్ల ఇవి శరీరంలో ఎక్కువగా ఉపయోగించబడే భాగాలుగా ఉండటంతోపాటు గాయాలకు కూడా సులభంగా గురవుతాయి. జీవనశైలిలో మార్పులు, గంటల తరబడి కూర్చునే అలవాటు, అధిక బరువు, క్రీడల వల్ల గాయాలు వంటి కారణాలతో ప్రస్తుతం మోకాళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. అయితే కొన్ని చిన్నచిన్న అలవాట్లను పాటించడం ద్వారా భవిష్యత్తులో మోకాళ్ల సమస్యలను గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.బరువు తగ్గాలి..ముందుగా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి. అధిక బరువు మోకాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుంది. ప్రతి అదనపు కిలో బరువు నడిచేటప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు మోకాళ్లపై రెండింతలు నుంచి మూడింతల వరకు ఒత్తిడిని పెంచుతుంది. దీని వల్ల మోకాళ్లలోని కార్టిలేజ్ త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సరైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో ఆరోగ్యకరమైన బరువును అనుసరించడం అవసరం. అలాగే మోకాళ్ల చుట్టూ ఉన్న కండరాలను బలపరుచుకోవాలి. మోకాళ్ల స్థిరత్వాన్ని కాపాడడంలో కండరాల పాత్ర చాలా ముఖ్యమైనది. స్క్వాట్స్, లెగ్ రైజెస్, సైక్లింగ్, తక్కువ ఒత్తిడితో చేసే వ్యాయామాలు కండరాలను బలపరచి మోకాళ్లకు మద్దతు ఇస్తాయి. ఇలా కండరాలు బలంగా ఉంటే రోజువారీ పనులు లేదా క్రీడల సమయంలో గాయాల ప్రమాదం తగ్గుతుంది.
సరైన పాదరక్షలు, భంగిమ అవసరం..అదే విధంగా సరైన చెప్పులు ధరించడం కూడా అవసరం. పాదరక్షలు మోకాళ్ల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతాయి. మెత్తని కుషన్ ఉన్న చెప్పులు మోకాళ్లపై పడే ఒత్తిడిని తగ్గిస్తాయి. సరైన ఫిట్ లేని లేదా పాడైపోయిన చెప్పులు మోకాళ్ల నొప్పి, వాపు వంటి సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి నాణ్యమైన పాదరక్షలు ఉపయోగించడం మంచిది. అలాగే సరైన భంగిమను పాటించాలి. తప్పుడు విధంగా కూర్చోవడం, నిలబడటం లేదా బరువులు ఎత్తడం మోకాళ్లపై అదనపు ఒత్తిడిని పెంచుతాయి. ఎక్కువసేపు వంగి కూర్చోవడం లేదా సరైన పొజిషన్‌లో లేకపోవడం వెన్నెముక, నడుము, మోకాళ్ల సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి నిటారుగా కూర్చోవడం, సరైన విధంగా వంగడం వంటి అలవాట్లు మోకాళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వీటితో పాటు పోషకాహారం కూడా తీసుకోవాలి. మోకాళ్ల ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది.ఆహారం కూడా ముఖ్యమే. .కాల్షియం, విటమిన్ డి అధికంగా ఉండే ఆహారం ఎముకలను బలపరుస్తుంది. అలాగే చేపలు, అవకాడో, గుడ్లు, పాలు, ఆకుకూరలు వంటి ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం కండరాలను బలపరచడంలో సహాయ పడుతుంది. ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి. అంతేకాకుండా చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. చిన్నపాటి మోకాళ్ల నొప్పి, వాపు లేదా గట్టిపడటం వంటి లక్షణాలను చాలామంది తాత్కాలిక సమస్యగా భావించి పట్టించుకోరు. కానీ ఇవే భవిష్యత్తులో దీర్ఘకాలిక సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. ప్రారంభ దశలోనే సరైన వైద్య సలహా, చికిత్స తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు. మోకాళ్ల నొప్పి ఏ వయసువారికైనా రావచ్చు. అయితే బరువును నియంత్రించడం, క్రమం తప్పని వ్యాయామం చేయడం, సరైన చెప్పులు ధరించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి చిన్నచిన్న చెబుతున్నారు.

# టేకులపల్లిలో ఘనంగా ముగిసిన ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం

**-క్యాడెట్లు దేశభక్తిని పెంపొందించుకోవాలి:కల్నల్ సంజయ్ కుమార్ భద్ర**

**-10 రోజుల పాటు వివిధ అంశాలలో శిక్షణ**



వార్తాపత్రిక:టేకులపల్లి,మే 12 :టేకులపల్లి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో గత పది రోజులుగా జరుగుతున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం బుధవారంతో ఘనంగా ముగిసింది.ఖమ్మం 11 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర పర్యవేక్షణలో ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన ఈ శిబిరంలో క్యాడెట్లు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పది రోజుల పాటు క్యాడెట్లకు సైనిక క్రమశిక్షణతో కూడిన వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.డ్రిల్,వెపన్ ట్రైనింగ్(ఆయుధాల వినియోగం),మ్యాప్ రీడింగ్ మరియు ఫైరింగ్‌లో ప్రత్యేక తర్ఫీదునిచ్చారు మరియు ప్రస్తుత సమాజానికి అవసరమైన సైబర్ సెక్యూరిటీ మరియు విపత్తు నిర్వహణ సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.శారీరక దృఢత్వం కోసం ప్రతిరోజూ వ్యాయామం,యోగా,ధ్యానం నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ ఇచ్చారు.ముగింపు వేడుకలో కల్నల్ సంజయ్ కుమార్ భద్ర మాట్లాడుతూ...ఇలాంటి శిక్షణా శిబిరాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఎన్‌సీసీ క్యాడెట్లు దేశభక్తిని కలిగి ఉండాలని, సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా యువత భారత సైన్యంలో చేరి దేశ సేవ చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు .అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్,సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ శ్రీలత,ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవ,క్యాంప్ అడ్జుటెంట్ ఉపేందర్ నాయక్,సుబేదార్ మేజర్ బాల్ బహదూర్ పున్,ట్రైనింగ్ జేసివో మాలి నారాయన్,ఎన్‌సీసీ అధికారులు మహేంద్ర, వెంకటేశ్వ ర్లు, రవి,అపురూప దేవి,రాజసింహ,రామచంద్ర రావు,వినో ద్,విష్ణు, ఆఫీస్ సూపరింటెంట్ పుతిలీబాయ్ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు పరిమితులను వెంటనే సడలించాలి

**-రైతుల ఖాతాల్లోకి తక్షణమే నగదు జమ చేయాలి**

**-బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్‌కు బిఆర్ఎస్ పార్టీ వినతి**




వార్తాపత్రిక:టేకులపల్లి,మే 12 :మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియలో ఉన్న ఆంక్షలను తక్షణమే తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం టేకులపల్లి మండల పరిధిలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్) కార్యాలయంలో చైర్మన్ లక్కినేని సురేందర్రావు,సీఈఓ ప్రేమ చారిలకు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్,ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్షేత్రస్థాయిలో రైతులు మొక్కజొన్న అమ్మకాల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, కొనుగోలుపై ఉన్న పరిమితుల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.మొక్కజొన్న సేకరణపై ప్రస్తుతం ఉన్న పరిమితులను సడలించి,రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలి.ఇప్పటికే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి సంబంధించిన నగదును ఏమాత్రం జాప్యం చేయకుండా రైతుల బ్యాంక్ ఖాతాల్లో తక్షణమే జమ చేయాలి.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,తూకంలో పారదర్శకత పాటించాలని కోరారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాల్సిన సొసైటీలు,కొనుగోళ్ల విషయంలో జాప్యం చేయడం తగదని వారు హితవు పలికారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోయే పరిస్థితి కల్పించవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచులు బర్మావత్ శివకృష్ణ,లకావత్ నాకా నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా దల్సింగ్ నాయక్,భూక్యా లాలూ నాయక్,తేజావత్ రవి నాయక్,ఆంగోత్ లక్పతి,బానోత్ రామా నాయక్,జాలాది అప్పారావు,బానోత్ రవికుమార్ మరియు పార్టీ కార్యకర్తలు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా మణుగూరు హెచ్ పి గ్యాస్ సరఫరా కొనసాగింపు పట్ల హర్షం

- **నేటి నుంచి మొదలైన హెచ్.పి సింగరేణి గ్యాస్ సరఫరా.**
- **రిజిస్ట్రేషన్ పొందిన సింగరేణి కార్మికుడి గృహానికే గ్యాస్ సిలిండర్ పంపిణీ.**

వార్తాపత్రిక: భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :సింగరేణి సూపర్ బజార్ యం డి .బి.రాజ గోపాల్ కి, డి వి జి నల్ జనరల్ మేనేజర్ కె దేవదాస్ కు, హెచ్ పి గ్యాస్ సేల్స్ ఆఫీసర్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన. ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి. ఏరియాలో ఇతర ఏజెన్సీల ద్వారా సింగరేణి కార్మికులకు అనధికారికంగా హెచ్.పి గ్యాస్ సిలిండర్ ల పంపిణీ వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుండడమే కాక సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ ఏజెన్సీ (సూపర్ బజార్) ప్రాధాన్యత దెబ్బతింటుందని సింగరేణి సూపర్ బజార్ ద్వారా నే కార్మికులకు త్వరితగతిన గ్యాస్ సరఫరా పంపిణీ చేపట్టాలని సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ బి. రాజ గోపాల్ (డీజియం పర్సనల్) కి, రీజినల్ మేనేజర్ కె దేవదాస్కి ఏరియా టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై సంబంధిత అధికారులు స్పందించడం పట్ల ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.. మంగళ వారం నుంచి మణుగూరు సింగరేణి సూపర్ బజార్ ద్వారా హెచ్ పి గ్యాస్ సిలిండర్ ల సరఫరా ప్రారంభం కావడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలియచేశారు ఏరియాలో హెచ్ పి గ్యాస్ పంపిణీ లో సిబ్బంది చేసిన అవకతవకల వల్ల గత కొద్ది రోజులుగా హెచ్ పి గ్యాస్ సిలిండర్ లు నిలుపుదల చేసిన సూపర్ బజార్ యాజమాన్యం మంగళవారం నుంచి గ్యాస్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల ఏరియా కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియచేశారు..డోర్ డెలివరీ ల పేరిట గోడౌన్ నుంచి గ్యాస్ సిలిండర్ లు తీసుకొని వాటిని సక్రమంగా పంపిణీ చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల ఏర్పడిన దుస్థితి మరల ఏరియాలో పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. .ఏప్రియల్ మాసం వరకు గ్యాస్ సిలిండర్ రిజిస్ట్రేషన్ పొందిన వారిలో చాలా మంది కార్మికులకు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలిండర్ లు పొందడం జరిగిందని మే నెలలో రిజిస్ట్రేషన్ చేసుకొని గ్యాస్ సిలిండర్ ల కోసం ఎదురు చూస్తున్న వారందరి వివరాలను గ్యాస్ ఏజెన్సీ వారు పరిశీలన చేసి కార్మిక గృహానికె నేరుగా గ్యాస్ సరఫరా పంపిణీ చేసే విధంగా చొరవ చూపాలని ఆయన తెలియచేశారు.హెచ్ పి.గ్యాస్ కోసం ఏ ఒక్క కార్మికుడు గ్యాస్ గోడౌన్ దగ్గరకు రాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న కార్మికుడి గృహానికే నేరుగా గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే విధంగా సూపర్ బజార్ యాజమాన్యం ప్రణాళికలు చేపట్టిందని యాజమాన్య సేవలు కార్మికులు



ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీ లతో సంబంధాలు లేకుండా హెచ్ పి గ్యాస్ పంపిణీ పై శాశ్వత పరిష్కారం చూపిన సూపర్ బజార్ యం డి రాజ గోపాల్ గారికి డివిజనల్ మేనేజర్ కె దేవదాస్ గారికి, హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ నిర్వాహకులకు ఏరియా సింగరేణి యాజమాన్యం వారికి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

# అప్పు పుట్టదు, సర్కార్ పైసా విదిల్చదు వడ్డీలు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జీహెచ్ఎంసీ



హైదరాబాద్:జీహెచ్ఎంసీ భారీగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని ప్రభుత్వమే భరించాలంటూ సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కమిటీ చేసిన సిఫార్సుకు ప్రభుత్వ మొండిచేయి చూపడం బల్దియాను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పులకు నెలవారీ కిస్తీలు చెల్లించడమే కష్టంగా ఉంది. జీహెచ్ఎంసీలో ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా సమస్యగా మారిందని, ఇక పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, పౌర సేవల సంగతేంటని జీహెచ్ఎంసీ భయపడిపోతోంది. ఎస్సార్డీపీ, ఎస్ఎన్‌డీపీ, సీఆర్?ఎంపీ : గత సర్కారు హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం పేరుతో పెద్దఎత్తున పైవంతెనలు, అండర్ పాస్‌లు నిర్మాణమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యకమం పేరుతో వరద నాలాలను నిర్మించారు. సీఆర్ఎంపీ (రహదారుల సమగ్ర నిర్వహణ కార్యక్రమం) పేరుతో ప్రధాన రహదారుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇలా ఈ మూడు కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ ఐదు సార్లు మొత్తం రూ.4,900 కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుంది. 2033 వరకు రుణాలకు ప్రతినెలా రూ.110 కోట్ల కిస్తీ చెల్లించాలి. గుత్తేదారులకు పెండింగు బిల్లులు ఇవ్వడం కోసం ఇటీవల మరో రూ.300 కోట్ల బ్యాంకు రుణం తీసుకుంది. దీంతో మొత్తం బల్దియా తలపై ప్రస్తుతం రూ.5,200 కోట్ల అప్పులున్నాయి. పన్ను ఎలా కడతారని అధికారుల సందేహం : హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్ల విభజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సీజీజీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నిపుణులతో కమిటీ నియమించింది. అప్పులను ప్రభుత్వం భరించాలని కమిటీ సిఫార్సు చేసింది. కానీ ఆ విజ్ఞప్తిని పట్టించుకునేవారే లేరు. హైదరాబాద్ లోని ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల పన్ను బకాయిలను చెల్లిస్తామని సర్కారు భరోసా ఇచ్చింది. కానీ ఆర్థిక ఇబ్బందుల్లో సంస్థలు ఎలా పన్ను కడతాయని అధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాదిలో రూ.3 వేల కోట్ల నిధులు విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా జీహెచ్ఎంసీకి వాటాగా అందాల్సిన స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జీ బకాయిలూ కొన్ని ఏళ్లుగా విడుదల కావట్లేదు. గత సంవత్సరం రూ.3 వేల కోట్ల నిధులను విడుదల చేయడంతో బల్దియా ఊపిరి పీల్చుకుంది. నెలల వ్యవధిలోనే సర్కారు మళ్లీ ఆ నిధులను వెనక్కి తీసుకుంది. ఎప్పుడు తిరిగిస్తుందనే హామీ కూడా ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. 2026-27 ఆర్థిక ఏడాది ప్రతిపాదనలపై చర్చ జరగలేదు : అప్పటి మేయర్? గద్వాల్? విజయలక్ష్మి గతంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం పద్ద ప్రతిపాదనలపై చర్చ జరగలేదు. దీంతో రూ.11.460 కోట్ల ముసాయిదా పద్దును పచ్చజెండా ఊపుతూ సంతకాలు చేశారు. త్వరలోనే ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి పద్దుపై చర్చ నిర్వహిస్తామని గతంలో అన్నారు. ఆ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని బల్దియా స్పష్టం చేసింది. కానీ పద్దుతో కాకుండా మరో 22 తిర్మానాలు సమావేశంలో ఆమోదముద్ర పొందాయి. గతంలో జీహెచ్?ఎంసీ వెబ్‌సైట్‌లో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాల అమలు, సంరక్షణ, నిర్వహణ సేవలందించే సంస్థల కోసం టెండరు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. మూడేళ్ల కాలపరిమితికి సేవలందించే సంస్థలను ఆహ్వానిస్తూ టెండరు పిలవాలని అప్పుడే నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఏదీ లేదు.

# నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి



హైదరాబాద్, మే 12: దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర మానవ వనరుల శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబ ంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం



హైదరాబాద్, మే12 : తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్) వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'దీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్.. 1.8 కి.మీ, 6 లైన్లతో, ఈ ప్రాంతంలోనే

హైదరాబాద్ :మహా నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించింది. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఉత్తర తెలంగాణకు వెళ్లే వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు సికింద్రాబాద్ నుంచి రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తోంది. ఇక తెలుగు రాష్ట్రాల మధ్య కీలకమైన హైదరాబాద్ విజయవాడ హైవేపై ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. దాంతో పాటుగా కొత్త స్కైవాక్‌లు కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది.తాజాగా.. హైదరాబాద్ నగరంలో మరో కొత్త ఫ్లైఓవర్‌ను వాహనదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఆల్విన్ కాలనీ నుంచి మియాపూర్ వరకు కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.530 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం



తాజాగా పరిపాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో కూకట్‌పల్లి, మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఉపశమనం లభించనుంది. ఈ కొత్త ఫ్లైఓవర్‌ను అంజయ్య నగర్ మీదుగా నిర్మించనున్నారు. దీని మొత్తం పొడవు 1.8 కిలోమీటర్లు కాగా.. 24 మీటర్ల వెడల్పుతో 6 లైన్ల మార్గంగా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.530 కోట్లలో.. కేవలం నిర్మాణ పనుల కోసమే రూ.330 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలిన రూ.200 కోట్లను నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం కోసం కేటాయించారు. పరిపాలన అనుమతులు రావడంతో జీహెచ్ఎంసీ అధికారులు త్వరలోనే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం గాజులరామారం, షాపూర్ నగర్, జీడిమెట్ల, చింతల్ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు మియాపూర్ లేదా పటాన్‌చెరు వెళ్లాలంటే బాలానగర్, వై జంక్షన్, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే.. జగద్గిరిగుట్ట మీదుగా వచ్చే వాహనాలు నేరుగా ఆల్విన్ కాలనీ చేరుకొని అక్కడి నుండి ఫ్లైఓవర్ ద్వారా మియాపూర్‌కు చేరుకోవచ్చు. దీనివల్ల ప్రధాన రహదారిపై రద్దీ తగ్గి, ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్, జేఎన్టీయూ జంక్షన్ల వద్ద ఉండే ట్రాఫిక్ తిప్పలకు ఈ వంతెన చెక్ పెట్టనుంది. జూన్‌లో పనులు ప్రారంభం కానుండగా.. త్వరలోనే వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి.

# ప్రత్యక్ష జనగణనకు ఒక్కో ఫ్యామిలీకి గంట సమయం ప్రతి కట్టడానికీ ప్రత్యేక నంబర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో జనాభా 3.86 కోట్ల వరకు ఉంటుందని జనాభా లెక్కల విభాగం ప్రాథమికంగా అంచనా వేసింది. దీన్నే ప్రాతిపదికగా తీసుకుని జనాభా లెక్కల సేకరణ మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ప్రత్యక్షంగా ఇంటింటి వివరాల నమోదు సోమవారం ప్రారంభమైంది. ఈ జనాభా లెక్కలు జూన్? 9వ తేదీ వరకు ప్రతి ఇల్లు, కట్టడం, వాటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు, సెల్ నంబరును గణకులు సేకరిస్తారు. దీనిలో భాగంగా మే 11 నుంచి మూడు రోజుల పాటు ప్రతి గణకుడు తనకు కేటాయించిన ప్రాంతమంతా తిరిగి ప్రతి కట్టడం గోడపై జనగణన నంబరు వేయాలి.మూడు రోజుల తర్వాత మళ్లీ ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. గత నెల 26 నుంచి ఈ నెల 10 వరకు స్వీయగణనకు కేంద్రం అవకాశం కల్పించింది. కానీ దీనిలో కేవలం 5.20 లక్షల కుటుంబాలే నమోదు చేసుకున్నాయి.



విశేషమేంటంటే మే 10వ తేదీన ఒక్కరోజే 1.50 లక్షల కుటుంబాలు స్పందించి వివరాలు నమోదు చేశాయని జనాభా లెక్కల సేకరణ అధికారులు పేర్కొన్నారు.స్వీయగణనలో అంతంతమాత్రంగానే నమోదు : ఎంతో కీలకమైన జనాభా లెక్కల సేకరణలో స్వయంగా భాగస్వామ్యం పంచుకునేందుకు రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి తక్కువగానే కనిపించింది. రాష్ట్రంలో ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయగణన (వ్యక్తిగత నమోదు/ సెల్ఫ్ ఎన్యూమ రేషన్-ఎన్ఈ) ప్రక్రియ మే 10వ తేదీన ముగిసింది. అయితే ఈ నెల 9 వరకు 3.70 లక్షల కుటుంబాలు తమ వివరాలను సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, చివరి రోజు ముగిసేసరికి ఆ సంఖ్య 5.20 లక్షలకు చేరింది. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌హరియాణా, మధ్య ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ఇలా తదితర రాష్ట్రాల్లో ఎస్‌ఈలో 85 లక్షల కుటుంబాలు సొంతంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాయి.తెలంగాణ జనాభా సుమారు 3.60 కోట్లకు పైగా ఉంటుందని, దానిలో కుటుంబాల సంఖ్య 1.30 కోట్లని అనధికారిక అంచనా. వీరిలో పది శాతం కుటుంబాలైనా సొంతంగా వివరాలను నమోదు చేస్తాయని వేసిన అధికారుల అంచనాలు నెరవేరలేదు. ఎస్ఈ ప్రక్రియ స్వచ్ఛందమని ప్రకటించడంతో 97 శాతం మంది ఈ జనాభా లెక్కలను సీరియస్?గా తీసుకోలేదని అధికారులు భావిస్తున్నారు.రాష్ట్రంలో 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నా : తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు. వారిలో సగం వరకైనా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయకపోవడంపై కేంద్ర జనాభా లెక్కల విభాగం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక ఐటీ రంగ ఉద్యోగుల్లో ఎక్కువ శాతం మంది రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోకి వచ్చే హైదరాబాద్ నగర ప్రాంతాల్లోనే పని చేస్తున్నారు. కానీ ఈ రెండు జిల్లాల్లో 76 వేల మంది మాత్రమే ఆన్‌లైన్‌లో తమ కుటుంబ వివరాలను నమోదు చేశారు.

# 'అధికార అండతోనే కోదాడలో మున్సిపాలిటీ స్థలాల కబ్జా'



కోదాడ, మే 12 : అధికార పార్టీ నాయకుల అండతో మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్రమంగా కబ్జాలు చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, నిలువరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్ హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులో లక్షల రూపాయల విలువ చేసే మున్సిపాలిటీ స్థలంలో అధికార పార్టీ నాయకుడు ఏకంగా భారీ డబ్బా కొట్టును ఏర్పాటు చేసి వారం రోజులు అవుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే కమిషనర్ తాత్సారం చేస్తుందన్నారు.ఇప్పటికే పలుమార్లు సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ఆ వార్డు ప్రజలు కమిషనర్, ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీంతో పాటు సూర్యాపేట వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో మట్టి పోసి ఆక్రమించుకుంటున్నారని ఈ అంశంలో జల వనరుల శాఖ అధికారులు గానీ, మున్సిపాలిటీ అధికారులకు గానీ చీమ కుట్టినట్టైనా లేదన్నారు. ఈ దురాక్రమణ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమరి సత్యంబాబు, కౌన్సిలర్ చీమ నరేశ్, సంపేట ఉపేందర్, ఇమ్రాన్ ఖాన్, చలిగంటి వెంకట్, మాదల ఉపేందర్, గొర్రె రాజేష్, చీమ శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రైతు పండిస్తే.. లాభం మిల్లర్లకేనా



బీబీనగర్, మే 12 : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని మగ్గంపల్లి, పెద్ద పలుగు తండా, చిన్న రావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా ధాన్యం రాశులు అలాగే ఉండిపోవడం, లారీలు రాకపోవడం, మిల్లర్లు ధాన్యం ఎత్తకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పక్షాన నిలవాల్సిన అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వర్షాల భయంతో రైతులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎ గ్రేడ్ గా ధృవీకరించిన ధాన్యాన్ని మిల్లర్లు బీ గ్రేడ్‌గా చూపిస్తూ ధరలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు తమకు వాపోయినట్లు పేర్కొన్నారు.

# నాపై నమోదైన కేసును కొట్టివేయండి

హైదరాబాద్ :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌తెలంగాణహైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 14న వెకేషన్ బెంచ్‌లో పిటిషన్? విచారణకు రానుంది.ఇరువైపులా కేసు నమోదు : బండి భగీరథ్ తన కుమార్తెను వేధిస్తున్నాడంటూ 17 సంవత్సరాల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్?లోఈ నెల 8న కేసు నమోదైన సంగతి తెలిసిందే. మరోవైపు ఆ బాలిక, ఆమె తల్లి తనను నగదుకోసం బెదిరిస్తున్నారంటూ బండి భగీరథ్




ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8వ తేదీనే కరీంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కేసు ముందుకు : రాజకీయంగా దుమారం రేపిన కేసు దర్యాప్తు పురోగతిని సమీక్షించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. డీజీపీ సీవీ ఆనంద్‌ను పిలిపించి కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 8న బండి భగీరథ్?పై పోక్సో కేసు నమోదయిందని, ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో పోలీసులు నిమగ్నం కావడంతో దర్యాప్తు ఆలస్యమైందని డీజీపీ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కేసు దర్యాప్తులో అలసత్వం వహించకుండా, పారదర్శకంగా విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్?కు కేసు బాధ్యతలు అప్పగిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్? ఉత్తర్వులు జారీ చేశారు.మరోసారి విచారణ చేసి వాంగ్మూలం నమోదు : కేసు దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై డీసీపీ రితిరాజ్ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌తో పాటు ఆ సమయంలో వారితో ఉన్న ఇతరుల వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ఇవాళ బాలికను మరోసారి విచారించి వాంగ్మూలం నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేసు దర్యాప్తునకు కార్యాచరణ సిద్ధం చేశామన్న డీసీపీ, సాధ్యమైనంత త్వరగా కేసును పూర్తి చేస్తామని వెల్లడించారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111